# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం   తెలుగు దినపత్రిక

సంపుటి : 03   సంచిక : 120   శనివారం 07-02-2026   పేజీలు : 4   వెల : 2/-

Website:- https://www.crimecounter.in/



క్రైం కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## 19వ వార్డ్ లో విస్తృత ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొల్లా కోటిరెడ్డి.

- వార్డు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం.
- హస్తం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి.
- 19వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొల్లా కోటిరెడ్డి .




క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 06 ( గురునాథం జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపాలిటీ కోదాడ 19వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొల్లా కోటిరెడ్డి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వార్డులో ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ నన్ను ఆశీర్వదించండి వార్డు అభివృద్ధికి సహకరించండి అని అంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయత గా పలకరిస్తూ, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మన కోదాడ మున్సిపాలిటీ ని మరియు అందులో గల ప్రతి వార్డులను అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో నడిపించుటకు మన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరపాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మన స్థానిక శాసన సభ్యురాలు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, నిరంతరం మన నియోజకవర్గ అభివృద్ధి ని రాష్ట్రంలోనే ముందు వరసలో ఉంచడానికి కొన్ని వేల కోట్ల నిధులను సమకూర్చి, సమకూరుస్తూ మన నియోజకవర్గంలో కోదాడ మున్సిపాలిటీ మన రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని నిత్యం అలుపెరగని పోరాటం చేస్తూ ఉన్న మన ప్రియతమ శాసన సభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఈ వార్డుని అభివృద్ధి పథంలో నడిపించడానికి మా వంతు కర్తవ్యంగా, మా బాధ్యతగా కృషి చేస్తామని, ఈ వార్డులో గల ప్రతి ఒక్కరూ మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను మున్సిపాలిటీకి పంపిస్తారని నా యొక్క రెండు చేతులు జోడించి ప్రార్థించుచున్నాను. మరియు నా గెలుపునకు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అలుపెరగని పోరాటం చేస్తున్నందుకు ఒకరికి ప్రత్యేకమైన అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొల్లా కోటిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళ సోదరి సోదరీమణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి 22 వార్డుల అభ్యర్థులను గెలిపించాలి...



- కాంగ్రెస్ తోనే మున్సిపల్ అభివృద్ధి సాధ్యం....
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: -

కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో పలు 13, 14, 15 వార్డులల్లో జోరుగా ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణం అభివృద్ధి చెందాలంటే చేతి గుర్తుకు ఓటేసి 22 వార్ధులల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.పేదల కోసం,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తీసు కొచ్చిందన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు,ఉచిత కరెంటు బిల్లు,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, సన్నబియ్యం,రైతులకు రుణమాఫీ, రైతు బీమా, రైతుబంధు, మహిళలకు రుణాలు, వంటి పథకాలను అందిస్తున్నామని గుర్తు చేశారు.ఎమ్మెల్యేగా గెలిచి రెండు సంవత్సరాలలో 70 కోట్లతో పట్టణంలో సీసీ రోడ్లు,డ్రైనేజీలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు.అదేవిధంగా కల్వకుర్తికి 100 పడకల ఆసుపత్రిని 45 కోట్లతో అది నిర్మాణంలో ఉందని ఈ సంవత్సరంలోనే పూర్తి చేస్తున్నామని తెలిపారు.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నాలుగవ తరగతి నుంచి 12వ తరగతి వరకు మీ పిల్లలు చదువుల భవిష్యత్తు కోసం అది నిర్మాణంలో ఉందని తెలిపారు.ఇంకా మూడు సంవత్సర కాల వ్యవధిలో కల్వకుర్తి పట్టణానికి మండలాలకు,గ్రామాలకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారం చుట్ట బోతున్నామని తెలిపారు.కల్వకుర్తి పట్టణం బాగుపడాలంటే కల్వకుర్తి పట్టణంలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో 22 వార్డులలో గెలిపే లక్ష్యంగా ముందుకు సాగాలని, మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాలని స్పష్టం చేశారు.మున్సిపల్ ఎన్నికలకు వచ్చే మూడు రోజులు చాలా కీలకమని చెప్పారు.ఈ ఎన్నికల్లో ప్రతీ ఒక్క ఓటు చాలా కీలకమని,పోల్ మేనేజ్ మెంట్ చాలా అవసరమని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను,సంక్షేమ పథకాలను ఇంకా ప్రజలకు తెలపాల్సిన బాధ్యత ప్రతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఉందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,మున్సిపల్ స్టేట్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి,బాలాజీ సింగ్,13వ కౌన్సిలర్ అభ్యర్థి బృంగి ఆనంద్ కుమార్,14వ కొలుకుల హైమావతి,15వ కుడుముల అశ్విత,9వ చిత్తారీ ఎల్లమ్మ,20,వ.చిమ్ములు లలిత శ్రీకాంత్ రెడ్డి,21,వ మబ్బు రామరాజు, 22వ రాజేష్ కుమార్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 29వ వార్డ్ లో విస్తృత ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నెమ్మది దేవమణి ప్రకాష్ బాబు .



- వార్డు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం.
- హస్తం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి.
- 29వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నెమ్మది దేవమణి ప్రకాష్ బాబు .

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 06 ( గురునాథం జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపాలిటీ కోదాడ 29వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నెమ్మది దేవమణి ప్రకాష్ బాబు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వార్డులో ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ నన్ను ఆశీర్వదించండి వార్డు అభివృద్ధికి సహకరించండి అని అంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయత గా పలకరిస్తూ, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మన కోదాడ మున్సిపాలిటీ ని మరియు అందులో గల ప్రతి వార్డులను అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో నడిపించుటకు మన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరపాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మన స్థానిక శాసన సభ్యురాలు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, నిరంతరం మన నియోజకవర్గ అభివృద్ధి ని రాష్ట్రంలోనే ముందు వరసలో ఉంచడానికి కొన్ని వేల కోట్ల నిధులను సమకూర్చి, సమకూరుస్తూ మన నియోజకవర్గంలో కోదాడ మున్సిపాలిటీ మన రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని నిత్యం అలుపెరగని పోరాటం చేస్తూ ఉన్న మన ప్రియతమ శాసన సభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఈ వార్డుని అభివృద్ధి పథంలో నడిపించడానికి మా వంతు కర్తవ్యంగా, మా బాధ్యతగా కృషి చేస్తామని, ఈ వార్డులో గల ప్రతి ఒక్కరూ మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను మున్సిపాలిటీకి పంపిస్తారని నా యొక్క రెండు చేతులు జోడించి ప్రార్థించుచున్నాను. మరియు నా గెలుపునకు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అలుపెరగని పోరాటం చేస్తున్నందుకు ఒకరికి ప్రత్యేకమైన అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని 29వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నెమ్మాది దేవమణి ప్రకాష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళ సోదరి సోదరీమణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 20వ వార్డు లో విస్తృత ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాళిదాసు వెంకటరత్నం.

- వార్డు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం.
- హస్తం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి.
- 20వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాళిదాసు వెంకటరత్నం .




క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 06 ( గురునాథం జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపాలిటీ కోదాడ 20వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాళిదాసు వెంకటరత్నం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చిన్నపిల్లవాని నుండి పండు ముసలి అవ్వ తాత తో కలిసి వార్డులో వందల మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహిస్తూ ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ నన్ను ఆశీర్వదించండి వార్డు అభివృద్ధికి సహకరించండి అని అంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయత గా పలకరిస్తూ, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మన కోదాడ మున్సిపాలిటీ ని మరియు అందులో గల ప్రతి వార్డులను అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో నడిపించుటకు మన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరపాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, మన స్థానిక శాసన సభ్యురాలు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, నిరంతరం మన నియోజకవర్గ అభివృద్ధి ని రాష్ట్రంలోనే ముందు వరసలో ఉంచడానికి కొన్ని వేల కోట్ల నిధులను సమకూర్చి, సమకూరుస్తూ మన నియోజకవర్గంలో కోదాడ మున్సిపాలిటీ మన రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని నిత్యం అలుపెరగని పోరాటం చేస్తూ ఉన్న మన ప్రియతమ శాసన సభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఈ వార్డుని అభివృద్ధి పథంలో నడిపించడానికి మా వంతు కర్తవ్యంగా, మా బాధ్యతగా కృషి చేస్తామని, ఈ వార్డులో గల ప్రతి ఒక్కరూ మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను మున్సిపాలిటీకి పంపిస్తారని నా యొక్క రెండు చేతులు జోడించి ప్రార్థించుచున్నాను. మరియు నా గెలుపునకు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అలుపెరగని పోరాటం చేస్తున్నందుకు ఒకరికి ప్రత్యేకమైన అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాళిదాసు వెంకటరత్నం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళ సోదరి సోదరీమణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో ముమ్మర ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎలమందలి నరసయ్య.

- నన్ను మీ సహోదరుడిగా ఆశీర్వదించండి.
- వార్డు అభివృద్ధికి సహకరించండి.
- 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎలమందలి నరసయ్య.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 06 ( గురునాథం జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎలమందలి నరసయ్య ముమ్మర ప్రచారం చేస్తూ గడప గడపకు వెళుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరిస్తూ, మీ అందరి ఆదరాభిమానాలతో నాకు కేటాయించిన కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను మున్సిపాలిటీకి పంపిస్తారని, వార్డు అభివృద్ధికి మన ప్రియతమ నాయకులు నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, మన స్థానిక శాసన సభ్యురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున మున్సిపల్ నుండి నిధులను తీసుకువచ్చి మన వార్డు అభివృద్ధికి నా వంతు కర్తవ్యం గా పాటుపడతానని, మీ యొక్క సహాయ సహకారాలు అందిస్తారని, నేను మన వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల యొక్క అవసరాలు తెలుసుకుంటూ, వార్డు ప్రజల కు ఏమేమి అవసరాలు ఉన్నవో సుదీర్ఘంగా సమీక్ష చేసి 17వ వార్డు లో గల ప్రజలకు అన్ని విధాలుగా సహకరిస్తూ, సీసీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీ కాలవలు నిర్మాణం, అర్హులైన ప్రతి ఒక్కరికి అవసరం ఉన్న కొలది ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉచిత కరెంటు పథకం, గ్యాస్ సబ్సిడీ పథకం, వికలాంగులకు, వయోవృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు రావటానికి ప్రయత్నం చేస్తానని, నన్ను మీ సహోదరుడిగా ఆశీర్వదించి మన వార్డు అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తారని, మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించి నన్ను ఆశీర్వదిస్తారని మీ తోపుట్టుగా మీకు పేరు పేరునా నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డులో గల స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళ సోదరీ, సోదరీమణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ జాతరలో ఉచిత మజ్జిగ, మంచినీరు కార్యక్రమాన్ని ప్రారంభించిన



- దుర్గమ్మ జాతరలో ఉచిత మజ్జిగ, మంచినీరు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్ ఐ హనుమనాయక్
- ఎం ఎం ఎస్ మేము సైతం ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ మరియు మంచినీరు పంపిణీ

క్రైమ్ కౌంటర్ న్యూస్ ఫిబ్రవరి 6 చిలుకూరు మండల ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్ కోల.

సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం జెర్రిపోతులగూడెం గ్రామంలో కనకదుర్గమ్మ జాతర సందర్భంగా లిఎం ఎం ఎస్ మేము సైతం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మంచి నీరు మజ్జిగా పంపిణి కార్యక్రమన్ని ప్రారంభించిన చిలుకూరు ఎస్ ఐ హనుమాన్ నాయక్


ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ జాతరకు వచ్చిన భక్తులకు చల్లటి మజ్జిగ మంచినీరు ఉచితంగా పంపిని చేయటం అనేది చాలా సంతోషకరమైన విషయం అన్నారు ఇలాంటి మంచి కార్యక్రమాలు మేము సైతం ఆధ్వర్యంలో ఇంకా ఎన్నో చేపట్టాలి అని అన్నారు.

ఫౌండేషన్ వారికీ మా పోలీస్ వారి సహకారం ఎల్లవేళల ఉంటుంది అని చెప్పారు.

ఈ కార్యక్రమం లో ఎం ఎం ఎస్ చైర్మన్ షేక్ మధున బేగం, మేము సైతం అధ్యక్షులు రాలు విలాసకవి నిర్మల,జాతరకు వచ్చిన భక్తులు మరియు పోలీస్ సిబ్బంది,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి మున్సిపాలిటీలో ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం





15,16 వార్డుల్లో ఓట్లు అభ్యర్థించిన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మతీన్ షరీఫ్ ప్రచారం..

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: - కల్వకుర్తి మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖలీల్ సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మతీన్ షరీఫ్ 15,16 వార్డుల్లో ఇంటింటికి తిరిగి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు పసుల లలిత,కుడుముల అస్మిత చంద్రకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసుల రమాకాంత్ రెడ్డి, నాయకులు మాసుల రాజుయాదవ్, చక్రం, విక్కీ, ఖుద్దూస్, బాలగౌడ్, సలాం, అబ్బు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగులు




ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉపయోగించుకోవచ్చు - మహమూద్ షేక్

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: - రాష్ట్రం లో పురపాలక సంఘం ఎన్నికలు ఉన్నందున, కల్వకుర్తి పట్టణం లో ఓటు హక్కు ఉండి, వేరే ప్రాంతాలలో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు తమ ఓటు హక్కును తేదీ 08.02.2026 నాడు ఉదయం 09.00 నుండి సాయంత్రం 05.00 గంటల వరకు పురపాలక సంఘం కార్యాలయములో ఉపయోగించుకోవచ్చు. పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకునేవారు ఎన్నికల ఉత్తర్వులు కాపీ, ఆధార్ కార్డు, ఓటర్ కార్డు వంటివి తీసుకొని రావాలి కల్వకుర్తి మున్సిపాలిటీ కమిషనర్ మహమూద్ షేక్ తెలిపారు.

# డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ లో వన మహోత్సవం



క్రైమ్ కౌంటర్ న్యూస్ పాలకవీడు ఫిబ్రవరి 06 సూర్యాపేట జిల్లా, పాలకీడు మండలం, భవానిపురం డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం లో దీ: 06.02.2026(శుక్రవారం) కంపెనీ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ యస్. నాగ మల్లేశ్వర రావ్ భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమంను ప్రారంభిస్తూ వాతావరణను సమతుల్యం చేసి ప్రకృతి యొక్క స్వచ్ఛతను కాపాడటం కేవలం మొక్కల వల్లే సాధ్యం అని సవివరంగా తెలియచేసి అందరికి స్ఫూర్తినిచ్చారు. ఈ కార్యక్రమం లో కంపెనీ సిబ్బంది, కార్మికులు, డి.సీ.యల్ పాఠశాల విధ్యార్ధులు అందరూ కలిసి పర్యావరణ ప్రతిజ్ఞ చేసి 1000 మొక్కలు నాటారు మరియు వనమహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న విధ్యార్ధులకు మరియు కార్మికులకు అల్పాహారాన్ని, నీటి వసతులను కల్పించి వారిని ప్రోత్సహించారు.

# నాలుగో వార్డ్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

- నాలుగొవ వార్డు అభ్యర్థి సుల్తాని సుజాత రాంబాబు ను ఆశీర్వదించండి.
- చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి.
- వార్డు ఇంచార్జ్ ఇంచార్జ్ బాణాల నాగరాజు.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, తమ్మర బండపాలెం. ఫిబ్రవరి 06 ( గురునాథం జిల్లా బ్యూరో)

మున్సిపల్ పరిధిలోని 4 వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి మీ సేవకుడిగా కృషి చేస్తాడని ఆశీర్వదించి చెయ్యి (హస్తం) గుర్తుపై ఓటు వేసి అఖండ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని 4 వ వార్డు ఇంచార్జ్ బాణాల నాగరాజు అన్నారు. శనివారం నాలుగో వార్డులో ప్రచారంలో భాగంగా కౌన్సిలర్ అభ్యర్థి సుల్తాని సుజాత రాంబాబు గ్రామ అధ్యక్షులు షేక్ సోంద్ మియా, గ్రామ పెద్దలతో కలిసి నాగరాజు గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వార్డులోని అనేక సమస్యలను పరిష్కరించామని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో వార్డులోని డ్రైనేజీ వ్యవస్థ అనేక సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. వార్డు ప్రజలు చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ సహకారంతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి వార్డుని అభివృద్ధి చేస్తానని తెలిపారు. 4 వ వార్డ్ లో ఉన్న అనేక మౌలిక సదుపాయాలు వార్డు పరిశుభ్రత, మంచినీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజ్ ,నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి వార్డు అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు చెయ్యి గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎండి నన్నేసాహెబ్, కోదాటి వెంకటేశ్వర్లు, కమ్మతం వెంకటయ్య, మాతంగి ప్రసాద్, బత్తినేని శ్రీనివాసరావు, తుమాట రామయ్య, ఏలూరు నాగయ్య, మాతంగి సురేష్, కోదాటి రామారావు, నిడిగొండ కనకయ్య, రంగారెడ్డి, కాసులు, మున్న, కోటేశ్వరరావు, వెంకన్న, పెద రోశయ్య, బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.





# చిలుకూరులో యూరియా కోసం రైతన్నలు ఆందోళన




- చిలుకూరు ప్రాథమిక వ్యవసాయ కేంద్రం ఎదుట పురుగుమందు డబ్బాలతో రైతన్నలు
- ప్రాథమిక వ్యవసాయ కేంద్రానికి తాళం వేసినా రైతులు
- యూరియా యాప్ ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్

క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు ఫిబ్రవరి 6 కోదాడ నియోజకవర్గ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు ప్రాథమిక వ్యవసాయ కేంద్రం లో యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాట్లు వేసి రెండు నెలలు కావస్తున్నా యూరియా సరఫరా సక్రమంగా జరగడం లేదంటూ ఆగ్రహించిన రైతులు శుక్రవారం ఉదయం చిలుకూరులో సిబ్బందిని ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం కార్యాలయంలోకి వెళ్ళనీయకుండా తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రైతులకు అత్యవసరమైన యూరియా సరఫరా లో నూతనంగా ప్రవేశపెట్టిన యూరియా యాప్ తో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు వాపోయారు. అదేవిధంగా స్టాక్ వివరాలు కూడా సరిగా ఉండటం లేదని ఆరోపించారు. అదేవిధంగా చిలుకూరు సొసైటీ పరిధిలో ఉన్న రైతులకు యూరియా ఇవ్వకుండా ఎక్కడో దూర ప్రాంతాల్లో ఉన్న రైతులకు యాప్ లో బుకింగ్ చేసుకోవడం వల్ల యూరియా బయటికి వెళ్తుందని చిలుకూరు మండల రైతులు ఆందోళన తెలియజేయడం జరిగింది. ఇదే పరిస్థితి కొనసాగితే వ్యవసాయం ఆందోళనకరంగా మారుతుందని రైతులు వాపోతున్నారు. ఈ విషయంపై క్రైమ్ కౌంటర్ ప్రతినిధి, సొసైటీ సీఈఓ ను చిలువేరు లక్ష్మీనారాయణ ను సంప్రదించగా ప్రభుత్వ సూచనల ప్రకారం జిల్లా వ్యాప్తంగా రైతులు యాప్ లో యూరియా బుక్ చేసుకుంటే ఏ ప్రాంతంలో నైనా వారికి యూరియా అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఈ సమస్యకు పరిష్కారం వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు సొసైటీ పరిధిలో ఉన్న రైతులందరూ పాల్గొనడం జరిగింది.

# 12వ వార్డు అభ్యర్థిగా కౌన్సిల్ గా మీ ముందుకు మమ్మల్ని ఆశీర్వదించండి....



విద్యానగర్ ని అభివృద్ధి చేసి చూపిస్తాను...
మిరియాల ప్రభావతి.
శ్రీనివాస్ రెడ్డి..

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: - నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో 12వ వార్డు అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిల్ గా పోటీ చేస్తున్న. మిరియాల ప్రభావతి శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నుండి జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 12వ వార్డు అభ్యర్థి మాట్లాడుతూ... మాకు బీఫామ్ ఇచ్చినందుకు ప్రత్యేకంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. ఠాగూర్ బాలాజీ సింగ్ కి ఆనంద్ కుమార్ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం. కాలనీలలో మేము ప్రచారానికి వెళ్ళినప్పుడు ప్రధానంగా సమస్యలు కాలనీవాసులు మా దృష్టికి తీసుకువచ్చిన విషయాలు రోడ్లు. చెత్త బండి. మోరి కాలువలు. వంటి ప్రధాన సమస్యలు ఉన్నాయని వాటిని మేము అధికారంలోకి రాగానే ప్రగతిష్కారం చేస్తామని. అదేవిధంగా డబల్ బెడ్ రూమ్ ఇంటి స్థలాల విషయంలో ఉచిత కరెంట్ బిల్లు. మహిళా శక్తి. ఉచిత బస్సు . గ్యాస్. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న మరికొన్ని పథకాల గురించి ప్రతి గడప ప్రతి ఇంటికి వెళ్తూ ప్రచారంలో భాగంగా తెలపడం జరుగుతుందని. విశేష స్పందన ఉందని గతంలో ఉన్న వారు ఎప్పుడు కూడా ఈ కాలనీ అభివృద్ధి చేయకపోగా మళ్ళీ ఎలక్షన్లో పోటీ చేస్తున్నారు కాలనీవాసులు మా దృష్టికి తీసుకురావడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నుండి మీరు పోటీ చేయడం మాకు సంతోషకరంగా ఉందని. ఈ రెండు సంవత్సరాలోనే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పనులు ప్రతిరోజు మేము చూస్తున్నాము అందుకోసమే ఈసారి విద్యానగర్లో ఏకధాటిగా 12వ వార్డు అభ్యర్థి మిరియాల ప్రభావతి శ్రీనివాస్ రెడ్డి కి మా సపోర్ట్ ఉంటుందని 100% మేము ఓట్లు వేసి మిమ్మల్ని గెలిపించుకుంటామని అధికారంలో లేనప్పుడే మీరు ఎన్నో కార్యక్రమాలు చేసి కాలనీకి అభివృద్ధికి సహకరించారు. మిమ్మల్ని గెలిపించుకోవడమేమ లక్ష్యం అంటూ కాలనీవాసులు మమ్మల్ని ఆశీర్వదిస్తున్నారు. ఈ సందర్భంగా మిర్యాల ప్రభావతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఏది ఏమైనా మమ్మల్ని ఇంతగా సపోర్ట్ చేసిన కాలనీ వాసులకు. ప్రత్యేకమైన అభినందనలు తెలుపుతూ మమ్మల్ని భారీ మెజార్టీతో గెలిపించాలని మరొక్కసారి ప్రతి గడప ప్రతి ఇంటికి వెళ్లి కాలనీవాసులకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనుల గురించి రానున్న రోజుల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఎన్నికలలో గెలుపొందిన తర్వాత. మేము గెలిచిన అనంతరం విద్యానగర్ కాలనీ అభివృద్ధి కి పూర్తిగా సహకరిస్తామని మరొకసారి కాలనీవాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించి 12వ వార్డు అందరూ చెప్పుకునేలా మీరందరూ సపోర్ట్ చేసి ప్రతి ఓటు కాంగ్రెస్ పార్టీకి వేసి భారీ మెజార్టీ ఇచ్చి మమ్మల్ని ఆశీర్వదించాలని మరొకసారి 12వ వార్డు అభ్యర్థి కౌన్సిలర్ మిర్యాల ప్రభావతి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాను...



స్వతంత్ర అభ్యర్థిగా బ్యాట్ గుర్తుతో మీ ముందుకు...
మల్లేపల్లి జగన్

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: - కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ 11వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా బ్యాట్ గుర్తుతో మీ ముందుకు వస్తున్నాను. నేను ఒక లాయర్ గా సోషల్ వర్కర్ గా ఎన్నో సేవలు అందిస్తూ ఎన్నో కార్యక్రమాలు చేస్తూ బడుగు బలహీన వర్గాలకు ఎంతగానో పనిచేస్తున్న వ్యక్తిని. కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ 11వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా నేను మీ ముందుకు వస్తున్నాను అవకాశం ఇవ్వండి కొట్లాడి పోట్లాడి మన కాలనీ అభివృద్ధి చేసి చూపిస్తాను మాయ మాటలు చెప్పడానికి నేను రాజకీయ నాయకుని కాదు. నేను ఒక లాయర్ గా చదువుకున్న విద్య బుద్ధిగల ఒక వ్యక్తిగా మిమ్మల్ని ఓటు హక్కు బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన గొప్ప హక్కు కాబట్టి ఆ ఓటును మందుకు డబ్బుకు ఆశపడకుండా నీతి నిజాయితీగా పనిచేసే ఒక వ్యక్తిగా నేను మిమ్మల్ని అడుగుతున్నాను ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఆ మూడు నాలుగు పార్టీలను నమ్మకండి నేను స్వతంత్ర అభ్యర్థిగా మీ కొరకు నేను పని చేయడానికి సిద్ధంగా ఉన్నాను ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి చేయకపోతే అప్పుడు నా ఇంటికి వచ్చి నన్ను అడగండి.నేను కాలనీ అభివృద్ధికి పూర్తిగా సహకరించి అభివృద్ధి చేస్తాను. స్వతంత్ర అభ్యర్థిగా నాపై దయవుంచి నాకు మీ ఓటు వేసి నన్ను ఆశీర్వది గెలిపించాలని 11వ వార్డు కాలనీవాసులను విద్యానగర్ కాలనీ నుంచి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి ఒక్కరూ ఆలోచించి స్వతంత్ర అభ్యర్థి అయిన నన్ను మల్లెపల్లి జగన్ అనే నా గుర్తు బ్యాట్ గుర్తు తో మీ ముందుకు వచ్చాను అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి.

# ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ 10వ తరగతి టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం



క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు ఫిబ్రవరి 6
కోదాడ నియోజకవర్గం ప్రతినిధి
సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ
చిలుకూరు మండల కేంద్రంలోని కవిత
జూనియర్ కళాశాలలో
ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 1వ
తేద న నిర్వహించిన పదవ తరగతి విద్యార్థులకు
టాలెంట్ టెస్ట్ విజేతలకు నేడు బహుమతులు
ప్రధానోత్సవం చేశారు.
ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన
కార్యదర్శి చేపూరి కొండలు మాట్లాడుతూ
ప్రభుత్వ పాఠశాలల విభాగంలో
ప్రథమ, బహుమతి
లిభానోతు ఐశ్వర్య (చిలుకూరు జడ్పీహెచ్ఎస్)
ద్వితీయ
కట్టెకోల పూజ శ్రీ
(కోదాడ గర్ల్స్ హై స్కూల్)
తృతీయ
పఠాన్ రెహానా (కోదాడ మైనారిటీ స్కూల్)
చతుర్ధ
రెడ్డిచర్ల హరిణి (రఘునాథపాలెం జెడ్ పి హెచ్ ఎస్)
పంచమలిబట్ట అఖిలలి
(గొండ్రియల జెడ్పిహెచ్ఎస్)
ప్రైవేటు పాఠశాల విభాగంలో
ప్రథమ బహుమతి
షేక్. మాన జోయాఫ్యాన్ (యస్ ఆర్ ఎం)
ద్వితీయ
కీత మీనాక్షి
(తేజ టాలెంట్ స్కూల్)
తృతీయ:
బారెడ్డి లక్ష్మీ ప్రసన్న (గ్లోబస్ హై స్కూల్ చిలుకూరు)
చతుర్ధ:
బి కార్తీక్ గౌడ్
(సిటీ సెంట్రల్ స్కూల్) పంచమ:
అనంతుల సత్య
(శ్రీ వైష్ణవి కాన్సెప్ట్ స్కూల్)
విజేతలకు బహుమతులు అందజేసినట్లు
తెలియజేశారు .
ఈ సందర్భంగా హాజరైన ప్రముఖులు
మాట్లాడుతూ విద్యార్థులు సబ్జెక్టుల మీద
అవగాహన పెంచుకొని ఒక నిర్దిష్టమైన
ప్రణాళికతో చదువులను కొనసాగిస్తూ పరీక్షల
సమయంలో ఆందోళన చెందకుండా
ఏకాగ్రతతో, ఆత్మస్థైర్యంతో ముందుకెళ్ళినట్లయితే
పరీక్షల్లో విజయం సులభం అవుతుందని
అన్నారు.
విద్యార్థులు పట్టుదలతో చదివి జీవితంలో ఉన్నత
స్థాయికి ఎదిగి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు
వారికి విద్యను బోధించిన అధ్యాపకులకు పేరు
ప్రతిష్టలు తీసుకురావాలని అదేవిధంగా
భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే విధంగా
తయారు కావాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో
కవిత జూనియర్ కళాశాల కరస్పాండెంట్
మాదాల శ్రీధర్
బహుమతుల దాతలు
ఓయూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కందుల మధు,
కాంగ్రెస్ పార్టీ చిలుకూరు మండల ప్రధాన
కార్యదర్శి పింద్రాతి హనుమంతరావు, సిపిఐ
నాయకులు సిరాపురపు శ్రీనివాసరావు,
చిలుకూరు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ మాజీ
చైర్మన్ అంబాల వెంకటి, ప్రముఖ అడ్వకేట్
బెల్లంకొండ గోవర్ధన్,
బిఆర్ఎస్ నాయకులు కొండ వెంకన్న, అమర
గాని కాశయ్య, మొలుగూరి నాగరాజు,
బాలెబోయిన మహేష్, డేగ వీరన్న, కస్తూరి
నవీన్, మాదాసు వెంకటేశ్వర్లు, సిహెచ్ అజయ్
తదితరులు పాల్గొన్నారు.



# 35 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు.



పార సత్యవతి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి.
కాంగ్రెస్ పాలనలోనే సమగ్ర అభివృద్ధి.
కోదాడ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తా.
ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 06 ( గురునాథం జిల్లా బ్యూరో )

కోదాడ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని శాసనసభ్యురాలు నలమాద ఉత్తం పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 35 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీకి చెందిన వివిధ కుటుంబాలను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటు వేసినట్లయితే ప్రశాంతమైన పరిపాలన కొనసాగుతుందని అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని వార్డులన్నీ అభివృద్ధి చెందుతాయని అన్నారు. అందరూ హస్తం గుర్తుకు ఓటు వేసి 35 వ వార్డు అభ్యర్థి పార సత్యవతి సీతయ్య లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. అదేవిధంగా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార సీతయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు కారుమంచి శ్రీను నాయకత్వంలో పది కుటుంబాలు కారుమంచి కొండలు, వెంకటేశ్వర్లు, నాగరాజు, వివిధ కుటుంబాలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మహబూబ్ జానీ, పందిరి నాగిరెడ్డి, చింతలపాటి శ్రీనివాసరావు, చందు నాగేశ్వరరావు, కోట శ్రీనివాస్, సన్నీరు మురళి, కార్యకర్తలు, వార్డు మహిళలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# టీ20 వరల్డ్ కప్ నుంచి స్టార్ ప్లేయర్ అవుట్



టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కావడానికి ఒక్క రోజు ముందు అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటోన్నాయి. ఆస్ట్రేలియాకు చెందిన స్టార్ బౌలర్ జోష్ హేజిల్ వుడ్ గాయం కారణంగా టోర్నమెంట్ నుంచి వైదొలిగాడు. టోర్నీ మొత్తానికీ అతను అందుబాటులో ఉండట్లేదు. ఈ విషయాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా అధికారికంగా ప్రకటించింది కూడా. అతనికి ప్రత్యామ్నాయాన్ని ఇంకా ప్రకటించలేదు. ఇప్పటికే ముగ్గురు స్టార్ బౌలర్లు జట్టుకు దూరం అయ్యారు. ఇప్పుడు ఇదే పరిస్థితి భారత జట్టులోనూ నెలకొంది. టీ20 వరల్డ్ కప్ నుంచి భారత ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా తప్పుకొన్నాడు. టోర్నీ మొత్తానికీ అతను అందుబాటులో ఉండట్లేదు. గాయం కారణంగా వైదొలిగినట్లు సమాచారం. బుధవారం దక్షిణాఫ్రికాతో జరిగిన వామప్ మ్యాచ్‌లో హర్షిత్ రాణా గాయపడ్డాడు. మ్యాచ్ కొనసాగుతున్న సమయంలోనే హర్షిత్ రాణా తీవ్ర అసౌకర్యానికి గురయ్యాడు. అర్ధాంతరంగా గ్రౌండ్ ను వీడాడు. కీళ్ల వాపుతో అతను బాధపడుతున్నట్లు సమాచారం. ఒకే ఓవర్‌లో 16 పరుగులు సమర్పించుకున్నప్పుడు అతడి ఇబ్బంది స్పష్టంగా కనిపించింది. రెండుసార్లు తన రనప్‌ను ఆపేయాల్సి వచ్చిందతనికి. చివరికి మోకాలిపై కుప్పకూలిపోయాడు. తీవ్ర బాధతో మైదానాన్ని వీడిన అతను మళ్లీ తిరిగి రాలేదు. ఆ మ్యాచ్ అతను వేసింది ఒకే ఒక్క ఓవర్ మాత్రమే. అతని పరిస్థితి అంత బాగాలేదని కేప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా స్పష్టం చేశాడు. అర్ధాంతరంగా గ్రౌండ్ ను వీడిన హర్షిత్ రాణాకు వైద్య పరీక్షలను నిర్వహించారు. తాజాగా దీనికి సంబంధించిన రిపోర్టులు వచ్చాయి. గాయంపై భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ప్రకటన చేయనప్పటికీ- హర్షిత్రాణా మాత్రం టోర్నమెంట్‌లో ఆడలేడని అక్కడి వర్గాలు ధృవీకరించాయి. సైడ్ స్ట్రెయిన్ కారణంగా ఇటీవలే న్యూజిలాండ్ సిరీస్‌కు వాషింగ్టన్ సుందర్ దూరమైన విషయం తెలిసిందే. ప్రస్తుతం అతను జట్టుతోనే ఉన్నాడన్న మాటే గానీ, పూర్తి ఫిట్ నెస్ తో లేడు. త్వరలోనే పూర్తి ఫిట్‌నెస్‌ను పొందుతాడని అంచనా. అలాగే టాప్ ఆర్డర్ బ్యాటర్ తిలక్ వర్మ కూడా జట్టుకు అందుబాటులో లేదు. న్యూజిలాండ్ తో సిరీస్‌కు అతను దూరం అయ్యాడు. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో రిహాబిలిటేషన్ పూర్తి చేసుకుని వచ్చాక.. టీమిండియా ఏలో చోటు దక్కించుకున్నాడు. టీ20 వరల్డ్ కప్ లో రెండు వామప్ మ్యాచ్‌లలోను సైతం ఆడాడు. హర్షిత్ రాణా అందుబాటులో లేనందు వల్ల కొత్త ప్లేయర్ ను బీసీసీఐ సెలెక్ట్ చేయాల్సి ఉంది.

# వెన్ను విరిగిన ఆస్ట్రేలియా



టీ20 వరల్డ్ కప్ ఎంతో దూరం లేదు. ఇంకొక్క రోజే. ఈ నెల 7వ తేదీన ప్రారంభం కాబోతోందీ టోర్నమెంట్. ప్రస్తుతం వామప్స్ నడుస్తున్నాయి. ఈ టోర్నమెంట్‌కు ఒక్కరోజు ముందు ఆస్ట్రేలియాకు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సీనియర్ పేసర్ జోష్ హేజిల్‌వుడ్ గాయం కారణంగా టోర్నమెంట్ నుండి తప్పుకొన్నాడు. 2011 మార్చి తర్వాత ఆస్ట్రేలియా తమ బిగ్ 3 ఫాస్ట్ బౌలర్లు లేకుండా ప్రపంచ కప్ ఆడుతుండటం ఇదే మొదటిసారి. నవంబర్ 12న షెఫీల్డ్ షీల్డ్‌లో హామ్‌స్ట్రింగ్ గాయానికి గురయ్యాడు హేజిల్‌వుడ్. అప్పటి నుండి ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. వరల్డ్ కప్ లో ఆడతాడని భావించినప్పటికీ పరిస్థితి దీనికి భిన్నంగా మారింది. జట్టు మొత్తం శ్రీలంకకు చేరుకున్నప్పుడు కూడా అతను సిడ్నీలోనే ఉండిపోయాడు. వరల్డ్ కప్ ఆడే జట్టులో స్థానం దక్కించుకున్నప్పటికీ.. ఇప్పుడు గాయం కారణంగా వైదొలగాల్సి వచ్చింది. టీ20 వరల్డ్ కప్ లో ఐర్లాండ్‌తో తొలి మ్యాచ్ ఆడాల్సి ఉంది ఆస్ట్రేలియాకు. అప్పటి వరకు హేజిల్ వుడ్ కోలుకుంటాడని తొలుత భావించారు. ఇదే విషయాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా చీఫ్ సెలెక్టర్ టోనీ డోడెమైడ్ కూడా ప్రకటించారు. కోలుకున్న తర్వాత అతను శ్రీలంకకు బయలుదేరి వెళ్తాడని, జట్టుతో కలుస్తాడని అన్నారు. ఇప్పుడు పరిస్థితి రివర్స్ అయింది. సూపర్ 8 దశ నాటికైనా ఫిట్‌నెస్ సాధిస్తాడని ఆశించింది ఆస్ట్రేలియా. అవేవీ సాధ్యపడట్లేదు. హేజిల్ వుడ్ కోలుకోవడానికి ఇంకా సమయం పడుతుందని డోడెమైడ్ తాజాగా పేర్కొన్నారు. అతని రికవరీని వేగవంతం చేయడానికి ప్రయత్నిస్తే అది మరింత ప్రమాదానికి దారి తీస్తుందని ఆయన తేల్చి చెప్పారు. ఇప్పటికే సీనియర్ క్రికెటర్లు గాయం కారణంగా దూరం అయ్యారు. గాయపడిన ఆటగాళ్ల జాబితాలో హాజిల్‌వుడ్‌తో పాటు ఆల్ ఫార్మాట్ స్టార్ పాట్ కమ్మిన్స్ కూడా ఉన్నాడు. దీంతో మిచెల్ మార్ష్ సారథ్యంలోని ఆస్ట్రేలియా జట్టు పేస్ బౌలింగ్ విభాగంలో బలహీనపడింది. ప్రస్తుతం రైట్ ఆర్మ్ స్వింగ్ బౌలర్ జేవియర్ బార్ట్‌లెట్, సిడ్నీ సిక్సర్స్ లెఫ్ట్ ఆర్మ్ బౌలర్ బెన్ డ్వార్షుష్ మాత్రమే పూర్తిగా ఫిట్‌గా ఉన్న ప్రధాన పేసర్లు. సీన్ అబాట్ ట్రావెలింగ్ రిజర్వ్ ఆటగాడిగా ఉన్నాడు. హాజిల్‌వుడ్ స్థానంలో అతను జట్టులో చేరే అవకాశం ఉంది. హరికేన్స్ కెప్టెన్ నాథన్ ఎల్లిస్ కండరాల గాయం నుండి కోలుకుని ఫిట్‌నెస్ సాధిస్తోన్నప్పటికీ.. ఈ నెల 11న జరిగే ఆస్ట్రేలియా తొలి మ్యాచ్ నాటికి అతను అందుబాటులో ఉంటాడా అనేది డౌటే. ఎల్లిస్‌తో పాటు స్టార్ బ్యాటర్ టిమ్ డేవిడ్ కూడా లీగ్ మ్యాచ్ లకు అందుబాటులో ఉంటారని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. స్పిన్నర్ ఆడమ్ జంపా ఐర్లాండ్ మ్యాచ్‌కు ఫిట్‌గా ఉన్నాడు.

# WPL 2026 ఛాంపియన్‌గా ఆర్సీబీ..




స్మృతి మందాన సారథ్యంలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు, ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఉత్కంఠభరిత విజయంతో రెండోసారి ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. వడోదరా వేదికగా జరిగిన ఫైనల్‌లో 203 పరుగుల భారీ లక్ష్యాన్ని రికార్డు స్థాయిలో ఛేదిస్తూ మందానా, జార్జియా వోల్ కీలక పాత్ర పోషించారు. ఫైనల్‌లో మరోసారి ఢిల్లీ జట్టు ఒత్తిడిలో విఫలమైంది. ఈ విజయంతో ఆర్సీబీ మహిళా క్రికెట్‌లో తన ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించింది. వడోదర వేదికగా జరిగిన ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరోసారి సత్తా చాటింది. స్మృతి మందానా కెప్టెన్సీలో ఆర్సీబీ మహిళల జట్టు, ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించి, రెండోసారి డబ్ల్యూపీఎల్ ట్రోఫీని సొంతం చేసుకుంది. ఉత్కంఠభరితంగా సాగిన హై స్కోర్ ఛేజింగ్ మ్యాచ్‌లో ఆర్సీబీ ఆఖరి ఓవర్‌లో విజయం సాధించి మరోసారి ఛాంపియన్‌గా నిలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. కెప్టెన్ జెమిమా రోడ్రిగ్స్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి 37 బంతుల్లో 57 పరుగులు సాధించగా, చినెల్ హెన్రీ కేవలం 15 బంతుల్లో 35 పరుగులతో జట్టుకు వేగం అందించింది. లారా వోల్వార్డ్ అజేయంగా 44 పరుగులు, లిజెల్ లీ 37 పరుగులతో కీలకంగా రాణించారు. 204 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్సీబీకి ఆరంభంలోనే గ్రేస్ హారిస్ వికెట్ రూపంలో షాక్ తగిలింది. అయితే ఆ తర్వాత కెప్టెన్ స్మృతి మందానా, జార్జియా వోల్ కలిసి జట్టును విజయపథంలో నడిపించారు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 165 పరుగుల భారీ భాగస్వామ్యం నమోదు చేసి మ్యాచ్ దిశను పూర్తిగా మార్చేశారు. స్మృతి మందానా కేవలం 41 బంతుల్లో 87 పరుగులు చేసి ఫైనల్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచింది. మరోవైపు జార్జియా వోల్ 54 బంతుల్లో 79 పరుగులు చేసి కీలక పాత్ర పోషించింది. మధ్యలో వోల్ అవుటైనా, ఆర్సీబీ బ్యాటర్లు ఒత్తిడికి లోనుకాకుండా చివరి వరకు నిలబడి విజయం సాధించారు. రెండు బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించిన ఆర్సీబీ డబ్ల్యూపీఎల్ ఫైనల్‌లోనే కాదు.. ఐపీఎల్ ఫైనల్స్ చరిత్రలోనూ అత్యధిక రన్స్ ఛేదించిన జట్టుగా నిలిచింది. ఈ విజయంతో ఆర్సీబీ, ముంబై ఇండియన్స్‌తో కలిసి రెండు సార్లు టైటిల్స్ అందుకున్న జట్టుగా నిలిచింది. మ్యాచ్‌లో తొలి భాగంలో ఢిల్లీ బ్యాటర్లు ఆర్సీబీ బౌలర్లపై ఆధిపత్యం చెలాయించినా, రెండో ఇన్నింగ్స్‌లో మందానా నాయకత్వం, ధైర్యం, వ్యూహాత్మక ఆటతీరుతో బెంగళూరు జట్టు తిరుగులేని విజయం సాధించింది. 2024 ఫైనల్‌కు రీ మ్యాచ్‌గా నిలిచిన ఈ పోరులో మరోసారి ఆర్సీబీ పైచేయి సాధించి, తమ అభిమానులకు మరపురాని ఆనందాన్ని అందించింది. ఐపీఎల్ 2025లో ఆర్సీబీ పురుషుల జట్టు టైటిల్ సాధించగా, ఈ ఏడాది ఆర్సీబీ మహిళల జట్టు ఛాంపియన్‌గా నిలవడంతో ఫ్యాన్స్ ఫుల్ జోష్‌లో ఉన్నారు.

# 80 బంతుల్లో 175



ఐసీసీ అండర్ 19 వరల్డ్ కప్ ఫైనల్స్ లో టీమిండియా ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ చెలరేగాడు. జింబాబ్వే హరారే స్పోర్ట్స్ క్లబ్ స్టేడియంలో ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఈ మ్యాచ్ లో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడీ.. 14 సంవత్సరాల బీహార్ కుర్ర సంచలనం. 55 బంతుల్లోనే శతకం సాధించి సరికొత్త రికార్డు సృష్టించాడు. అక్కడితో ఆగలేదు. ఆ తర్వాత మరింత చెలరేగాడు. 80 బంతుల్లో 175 పరుగులను పిండుకున్నాడు. లంప్స్ డెన్ బౌలింగ్ లో అవుట్ అయ్యాడు. 15 భారీ సిక్సర్లు, 15 బుల్లెట్ల వంటి ఫోర్లు అతని ఇన్నింగ్ లో నమోదయ్యాయి. అండర్ 19 ప్రపంచ కప్ చరిత్రలో ఏ భారత బ్యాటర్ చేసిన అత్యంత వేగవంతమైన సెంచరీ ఇది. గతంలో 2022లో ఉగాండాపై రాజ్ అంగద్ బావా 69 బంతుల్లో సెంచరీ చేసిన రికార్డును సూర్యవంశీ అధిగమించాడు. అండర్ 19 ప్రపంచ కప్ మ్యాచ్‌లో 60 బంతుల్లోపు శతకం సాధించిన తొలి భారత బ్యాటర్‌గా కూడా నిలిచాడు. మొత్తం టోర్నమెంట్ రికార్డుల్లో సూర్యవంశీ ఈ ప్రపంచ కప్ చరిత్రలో రెండో అత్యంత వేగవంతమైన శతకం సాధించిన వీరుడిగా రికార్డు నెలకొల్పాడు. 2022లో శ్రీలంకపై 63 బంతుల్లో శతకం బాదాడు. పాకిస్తాన్ కు చెందిన ఖాసిం అక్రమ్ నెలకొల్పిన రికార్డును తుత్తునీయలు చేశాడు. 2026 ఎడిషన్‌లో జపాన్‌పై 51 బంతుల్లోనే శతకం చేసిన ఆస్ట్రేలియా విల్ మలైజ్‌చుక్ అగ్రస్థానంలో ఉన్నాడు. అండర్ 19 ప్రపంచ కప్‌లో వేగవంతమైన సెంచరీల జాబితా ఇదీ.. దీంతో పాటు సూర్యవంశీ 71 బంతుల్లోనే 150 పరుగులు పూర్తి చేశాడు. అండర్ 19 ప్రపంచ కప్ ఫైనల్‌లో ఈ ఘనత సాధించిన ప్రపంచంలోనే తొలి ఆటగాడు ఇతనే. ఈ ప్రపంచ కప్ ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డును కూడా తన పేరిట లిఖించుకున్నాడు. ఈ టోర్నమెంట్‌లో అతను ఇప్పటివరకు 23 సిక్సర్లు బాదాడు. 2022లో దక్షిణాఫ్రికాకు చెందిన డెవాల్డ్ బ్రెవిస్ సాధించిన 18 సిక్సర్ల మార్కును అధిగమించాడు.

# పూటకో వేషం మార్చినట్లు..



టీ20 వరల్డ్ కప్ ఎంతో దూరం లేదు. ఇంకొక్క రోజే. ఈ నెల 7వ తేదీన ప్రారంభం కాబోతోందీ టోర్నమెంట్. ప్రస్తుతం వామప్స్ నడుస్తున్నాయి. టోర్నీ ఆరంభ రోజునే మ్యాచ్ ఆడబోతోంది టీమిండియా. అమెరికాతో తలపడనుంది. ఈ పోరుకు భారత ఆటగాళ్లందరూ సన్నద్ధమవుతున్నారు. ప్రతిష్ఠాత్మక ముంబై వాంఖెడే స్టేడియం దీనికి వేదిక. టీమిండియా బాగా అచ్చొచ్చిన స్టేడియంగా దీనికి గుర్తింపు ఉంది. తొలి మ్యాచ్ కూడా అక్కడే ఆడబోతోంది. ఈ మ్యాచ్‌కు 24 గంటల ముందు స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా అకస్మాత్తుగా వార్తల్లో నిలిచాడు. తన కొత్త లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. కొత్త హెయిర్‌కట్ చేయించుకున్నాడు. జుట్టుకు వైట్ బ్లాండ్ కలర్ వేయించుకున్నాడు. బ్లీచింగ్ పద్ధతి ద్వారా చేసిన ఈ కలర్.. లేత తెలుపు/ యాషీ టోన్‌తో ఉందీ హెయిర్ స్టైల్. సాధారణంగా దీన్ని సిల్వర్, గ్రే లేదా వైట్ బ్లాండ్ అని పిలుస్తారు. ఈ కొత్త లుక్‌లో ఠపీమని హార్దిక్ పాండ్యాను గుర్తించడం కాస్త కష్టమే. హార్దిక్ పాండ్యా న్యూ లుక్‌తో ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. అభిమానుల నుంచి లైకులు, కామెంట్ల వర్షం కురిసింది. అతను చాలా ఫ్రెష్‌గా కనిపిస్తున్నాడని నెటిజన్లు పేర్కొంటున్నారు. 2024లో జరిగిన టీ20 వరల్డ్ కప్ సమయంలో గడ్డం లేకుండా క్లీన్ షేవ్, పొడవాటి మీసాలు, షార్ట్ గా కట్ చేసిన హెయిర్ స్టైల్ తో కనిపించాడీ ఆల్ రౌండర్. ఓ విభిన్నమైన లుక్‌లో మెరిశాడు అప్పట్లో. ఇప్పుడు దీనికి భిన్నమైన అవతారం ఎత్తాడు. లైట్ గా గడ్డం పెంచుకున్నాడు. వైట్ బ్లాండ్ హెయిర్‌స్టైల్‌తో గ్రౌండ్ లోకి దిగబోతోన్నాడు. సిక్సర్ల వర్షం కురిపించడానికి సిద్ధమవుతున్నాడు. టీమ్ ఇండియాకు హార్దిక్ పాండ్యా ఒక బలం. ఈ వరల్డ్ కప్‌లో కేప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌క రైట్ హ్యాండ్. ఓ బ్రహ్మాస్త్రంగా చెప్పుకోవచ్చు. బౌలింగ్, బ్యాటింగ్ లో మెరుపులు మెరిపించే సామర్థ్యం అతనికి ఉంది. వామప్స్ లోనూ అదరగొట్టాడు. గత 2024 ఫైనల్ మ్యాచ్‌లో చివరి ఓవర్‌లో 16 పరుగులు డిఫెండ్ చేసి భారత్‌కు విజయం అందించడంలో కీలక పాత్ర పోషించాడు. మరోసారి హార్దిక్ తన సత్తా చాటడానికి బరిలోకి దిగనున్నాడు. అతను నిలకడగా గంటకు 140 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేయగలడు. బ్యాటింగ్‌లో ఆరో స్థానంలో అతను విధ్వంసకర రీతిలో పరుగులు సాధించగలడనేది అతని రికార్డులను బట్టి చూస్తే ఇట్టే అర్థమౌతుంది. హార్దిక్ పాండ్యా టీ20 ఇంటర్నేషనల్ కెరీర్‌ను పరిశీలిస్తే.. ఇప్పటివరకు 129 మ్యాచ్‌లు ఆడి 28.37 సగటుతో 2,071 పరుగులు చేశాడు. ఇందులో ఏడు అర్ధ సెంచరీలు ఉన్నాయి. బౌలింగ్‌లో 105 వికెట్లను నేలకూల్చాడు.




# స్టార్ డైరెక్టర్లకు ఫేవరెట్‌గా నందమూరి బాలకృష్ణ..



టాలీవుడ్ నటసింహ నందమూరి బాలకృష్ణ క్రేజ్ ఇప్పుడు కొత్త స్థాయికి చేరుకుంది. 60 ఏళ్లు దాటినా వరుస యాక్షన్ సినిమాలతో దూసుకుపోతున్న బాలయ్య వెంట స్టార్ దర్శకులు క్యూ కడుతున్నారు. ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా మార్చి 19 నుంచి షూటింగ్ ప్రారంభం కానుంది. ఇదేకాక హరీష్ శంకర్, వివేక్ ఆత్రేయ, కొరటాల శివ, మలయాళ దర్శకుడు హనీఫ్ అదేని వంటి దర్శకులు బాలయ్యతో సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నట్లు టాక్. తెలుగు సినీ ఇండస్ట్రీలో నట సింహంగా మాస్ ఇమేజ్ సంపాదించుకున్న నందమూరి బాలకృష్ణ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆరు పదుల వయసులో కూడా కూడా యువ హీరోలకు ఏమాత్రం తీసిపోకుండా వరుస యాక్షన్ సినిమాలతో దూసుకుపోతున్నారాయన. బాలయ్య సినిమాలకు ఉండే మాస్ ఫాలోయింగ్, థియేటర్లలో కనిపించే హంగామా ఇప్పటికీ అదే స్థాయిలో కొనసాగుతోంది. బాలయ్య పేరు వినిపిస్తే చాలు అభిమానుల్లో ఒక రకమైన పండగ వాతావరణం నెలకొంటుంది. ఇటీవల కాలంలో ఆయన ఇమేజ్ మరింత బలపడడంతో సీనియర్ హీరోలే కాదు, యంగ్ స్టార్స్ కూడా బాలయ్య స్టామినా చూసి అసూయపడుతున్నారు. ప్రస్తుతం బాలకృష్ణ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన ' అఖండ 2 ' తర్వాత, ఇప్పుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ భారీ చిత్రంలో నటిస్తున్నారు. వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ సినిమా మార్చి 19 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'వీరసింహారెడ్డి' బ్లాక్‌బస్టర్ కావడంతో, ఈసారి కూడా అదే స్థాయిలో అంచనాలు నెలకొన్నాయి. యాక్షన్ డ్రామాకు ఫ్యామిలీ సెంటిమెంట్ మేళవించి ఈ సినిమాను సేఫ్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కిస్తున్నారు. ఉగాది తర్వాత షూటింగ్ వేగం పెంచి, దసరా కానుకగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇక బాలయ్య చేతిలో ఉన్న సినిమాల కంటే, ఆయనతో సినిమాలు చేయడానికి దర్శకులు, నిర్మాతలు చూపిస్తున్న ఆసక్తే ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. బాలకృష్ణ హీరోగా మలయాళ హిట్ చిత్రం 'మార్కో' ఫేమ్ హనీఫ్ అదేని దర్శకత్వంలో, ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఒక సినిమాను ప్లాన్ చేస్తున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే హరీష్ శంకర్ దర్శకత్వంలో కూడా బాలయ్య సినిమా చేసే అవకాశముందని టాక్ నడుస్తోంది. మరోవైపు 'బ్రోచేవారెవరురా', 'అంటే సుందరానికి' వంటి విభిన్న చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న వివేక్ ఆత్రేయ కూడా బాలయ్య కోసం ఒక బలమైన కథ సిద్ధం చేశారని, దానిని మైత్రి మూవీ మేకర్స్ నిర్మించనున్నట్లు సమాచారం. ఇంకా బాలకృష్ణతో 'డాకూ మహారాజ్' సినిమాను నిర్మించిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ మరో ప్రాజెక్ట్‌ను ప్లాన్ చేస్తున్నారని, ఆ సినిమాకు కొరటాల శివ దర్శకత్వం వహించనున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇలా ఒకేసారి ముగ్గురు, నలుగురు స్టార్ డైరెక్టర్ల పేర్లు బాలయ్య చుట్టూ తిరుగుతుండటం ఆయన ప్రస్తుత మార్కెట్ రేంజ్‌కు నిదర్శనంగా నిలుస్తోంది. దర్శకులు బాలకృష్ణతో పని చేయడానికి ఆసక్తి చూపించడానికి ప్రధాన కారణం ఆయన పని విధానమేనని సినీ వర్గాలు చెబుతున్నాయి. బాలయ్య ఒకసారి స్క్రిప్ట్ విని ఓకే చెప్పాక, షూటింగ్ సమయంలో అనవసరమైన మార్పులు, చేర్పులు చేయరన్నది అందరూ చెప్పే మాటే. కథ, స్క్రీన్‌ప్లే విషయంలో దర్శకులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తారు. సబ్జెక్ట్‌పై జోక్యం చేసుకోకుండా, దర్శకుడి విజన్‌ను నమ్మి ముందుకు సాగడం ఆయన ప్రత్యేకత. అందుకే బాలకృష్ణతో సినిమా అంటే దర్శకులకు ఒక సేఫ్, క్రియేటివ్ సంతృప్తినిచ్చే ప్రాజెక్ట్‌గా మారుతుందని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో బాలయ్య-గోపీచంద్ మలినేని సినిమా తర్వాత ఆయన లైనప్ ఎలా ఉండబోతుందన్నది ఆసక్తికరంగా మారింది.

## మరాఠీ, బెంగాలీ భాషల్లో చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు'..




చిరంజీవి – అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన బ్లాక్‌బస్టర్ మూవీ 'మన శంకర వరప్రసాద్ గారు'.సంక్రాంతి స్పెషల్ గా థియేటర్లలో రిలీజైన ఈ సినిమా.. బాక్సాఫీస్ దగ్గర దుమ్ములేపింది. టాలీవుడ్ లో సరికొత్త రికార్డులు హిట్ క్రియేట్ చేసింది. అయితే ఇప్పుడీ చిత్రం డిజిటల్ ఫ్లాట్ ఫామ్ లో అలరించడానికి రెడీ అయింది. తాజాగా ఈ మూవీ ఓటీటీ విడుదలకు ముహూర్తం ఖరారైంది. రీజనల్ ఇండస్ట్రీ హిట్‌గా నిలిచిన ఈ సినిమా, ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న ఓటీటీ ప్రేక్షకులను పలకరించనుంది. మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'మన శంకర వరప్రసాద్ గారు'. ఇందులో నయనతార హీరోయిన్ గా నటించింది. విక్టరీ వెంకటేష్ కీలక పాత్ర పోషించారు. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా... బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించింది. వసూళ్ల పరంగా ఏకంగా రీజనల్ ఇండస్ట్రీ రికార్డ్ క్రియేట్ చేసింది. అయితే ఇప్పుడీ సినిమా డిజిటల్ వేదికలో సందడి చేయడానికి సిద్ధమైంది. 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా విడుదలకు చాలా రోజుల ముందే డిజిటల్ హక్కులు అమ్ముడయ్యాయి. ప్రముఖ ఓటీటీ సంస్థ 'జీ 5' ఫ్యాన్సీ రేటుకు ఈ రైట్స్ దక్కించుకుంది. తాజాగా ఈ మెగా విక్టరీ మూవీ ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్ అయింది. ఫిబ్రవరి 11వ తేదీ నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. తెలుగులో మాత్రమే రిలీజైన ఈ చిత్రాన్ని, ఇతర భాషల్లోకి డబ్బింగ్ చేసి ప్రసారం చేయనున్నారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషలతో పాటుగా మరాఠీ, బెంగాలీ ఆడియోలతో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. సంక్రాంతికి రిలీజైన సినిమాలలో ఇప్పటికే 'నారీ నారీ నడుమ మురారి', 'ది రాజాసాబ్' సినిమాలు ఓటీటీలోకి వచ్చేశాయి. 'అనగనగా ఒక రాజు' మూవీ ఫిబ్రవరి 11వ తేదీ నుంచి నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కానుంది. అదే రోజున 'జీ 5' ఓటీటీలో 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా విడుదల కానుంది. జనవరి 12న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అయింది. అయితే నెల తిరక్కుండానే ఓటీటీలోకి వచ్చేస్తోంది. థియేటర్లలో విడుదలైన నాలుగు వారాల్లో డిజిటల్ స్ట్రీమింగ్ చేసేలా డీల్ సెట్ చేసుకున్నట్లు తెలుస్తోంది. 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా సక్సెస్ ఫుల్ గా 25 రోజుల థియేట్రికల్ రన్ పూర్తి చేసుకుంది. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటి వరకూ రూ.375 కోట్ల కలెక్షన్స్ సాధించినట్లు మేకర్స్ అఫీషియల్ పోస్టర్ రిలీజ్ చేశారు. తెలుగులో అత్యధిక గ్రాస్ వసూలు చేసిన సినిమాగా రికార్డ్ క్రియేట్ చేసింది. వింటేజ్ చిరంజీవి గ్రేస్, నయనతార పర్ఫార్మెన్స్, అనిల్ రావిపూడి మార్క్ ఎంటర్టైన్మెంట్, వెంకటేష్ స్పెషల్ రోల్, సంగీతం.. అన్నీ కలిపి ఈ సినిమాని విజయ తీరాలకు చేర్చాయి. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రాన్ని నిర్మించారు. భీమ్స్ సిసిరీలియో సంగీతం సమకూర్చగా.. సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ నిర్వహించారు. తమ్మిరాజు ఎడిటింగ్ వర్క్ చేశారు.




## జపాన్ మ్యాగజైన్ కవర్ పేజీపై ప్రభాస్...



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మరో అంతర్జాతీయ ఘనత సాధించనున్నారు. జపాన్ ప్రఖ్యాత (ూఅఖఱ మీఘ్రుఖఓఅఅవ) బ్యాక్ కవర్‌పై కనిపించనున్న తొలి భారతీయ సోలో హీరోగా ప్రభాస్ చరిత్ర సృష్టిస్తున్నారు. 'బాహుబలి' సినిమాలతో జపాన్‌లో అపారమైన క్రేజ్ సంపాదించిన ప్రభాస్, ఇటీవల అక్కడ పర్యటించి అభిమానుల్ని కలిశారు. ఇదిలా ఉండగా, సంక్రాంతికి విడుదలై మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న ది రాజా సాబ్ సినిమా ఫిబ్రవరి 6 నుంచి ఓటీటీలో స్ట్రీమింగ్‌కు వచ్చి ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. రెబల్ స్టార్ కృష్ణంరాజు నట వారసుడిగా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి 'బాహుబలి'తో పాన్ ఇండియా సూపర్‌స్టార్‌గా ఎదిగాడు ప్రభాస్ . ఆ తర్వాత ఆయన్నుంచి వస్తోన్న చిత్రాలన్నీ పాన్ ఇండియా రేంజులో ప్రేక్షకుల్ని అలరిస్తూనే ఉన్నాయి. సినిమా సినిమాకీ తన రేంజు పెంచుకుంటూ పాన్ ఇండియా నుంచి పాన్ వరల్డ్ హీరో స్థాయికి చేరుకున్నారు. కేవలం ఇండియాలోనే కాకుండా విదేశాల్లోనూ తిరుగులేని స్టార్‌డమ్ సొంతం చేసుకున్న ప్రభాస్ నుంచి సినిమా వస్తుందంటే సినీ లవర్స్‌కి పండగే. ఇప్పటికే అంతర్జాతీయంగా ఎన్నో రికార్డులు తన సొంతం చేసుకున్న ప్రభాస్ మరో అరుదైన ఘనత ముంగిట నిలిచారు. జపాన్‌కు చెందిన ప్రఖ్యాత అనన్ మ్యాగజైన్ కవర్ పేజీపై కనిపించనున్న తొలి భారతీయ సోలో హీరోగా ప్రభాస్ చరిత్ర సృష్టిస్తున్నారు. ఈ నెల 10న విడుదల కానున్న ఆ మ్యాగజైన్‌లో, ప్రభాస్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆదరణను, ముఖ్యంగా జపాన్ ప్రేక్షకుల్లో ఆయనకు ఏర్పడిన అభిమానాన్ని అందులో ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు సమాచారం. గతంలో 'ఆర్‌ఆర్‌ఆర్' విడుదల అనంతరం రామ్‌చరణ్, ఎన్టీఆర్ కలిసి ఆ మ్యాగజైన్ కవర్‌పై కనిపించగా, ఇప్పుడు ప్రభాస్‌కు సోలోగా ఆ గౌరవం దక్కడం విశేషం. ఇప్పటికే ఆ కవర్ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. ప్రభాస్‌కు జపాన్‌లో ఈ స్థాయి క్రేజ్ రావడానికి ప్రధాన కారణం 'బాహుబలి' సిరీస్. ఆ సినిమాల తర్వాత ఆయనకు అక్కడ భారీ ఫ్యాన్‌బేస్ ఏర్పడింది. అప్పటి నుంచే ప్రభాస్ సినిమాలు జపాన్‌లో కూడా విడుదలవుతూ మంచి ఆదరణ పొందుతున్నాయి. ఇటీవల విడుదలైన 'కల్కి 2898 ఏడీ' కూడా అక్కడ విజయవంతంగా ప్రదర్శితమైంది. ఆ ప్రమోషన్స్ సమయంలోనే ప్రభాస్ త్వరలో జపాన్ వస్తానని అభిమానులకు మాట ఇచ్చారు. ఆ మేరకే గత డిసెంబరులో ఆయన టోక్యో పర్యటన చేపట్టారు. 'బాహుబలి: ది ఎపిక్' ప్రత్యేక ప్రదర్శనల సందర్భంగా జరిగిన ఈ పర్యటనలో, అభిమానుల ప్రేమాభిమానాలను చూసి ప్రభాస్ భావోద్వేగానికి గురయ్యారు. "కొన్నిచ్చివా" అంటూ జపాన్ భాషలో అభిమానులను పలకరించడం అక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదే సమయంలో ఈ మ్యాగజైన్ కవర్ ఫొటో షూట్ కూడా జరిగినట్లు తెలుస్తోంది. ఇక సినిమాల విషయానికి వస్తే ప్రభాస్ ప్రస్తుతం వరుస ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. 'ఫౌజీ', 'స్పిరిట్' చిత్రాలు సెట్స్ మీదుండగా త్వరలోనే 'కల్కి 2' కూడా పట్టాలెక్కనుంది. మరోవైపు, ఇటీవల సంక్రాంతి కానుకగా విడుదలైన ది రాజా సాబ్ థియేటర్లలో మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. అయితే ఇప్పుడు ఆ సినిమా ఫిబ్రవరి 6 నుంచి ఓటీటీలో స్ట్రీమింగ్‌కు వచ్చింది. ఇలా ఒకవైపు అంతర్జాతీయ గుర్తింపు, మరోవైపు వరుస సినిమాలతో ప్రభాస్ క్రేజ్ రోజురోజుకీ మరింత పెరుగుతూనే ఉంది.

## అదిరిపోయే కాంబో సెట్!



టాలీవుడ్‌లో వైవిధ్యమైన సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న అల్లరి నరేష్, నారా రోహిత్ కాంబినేషన్‌లో కొత్త మల్టీస్టారర్ సినిమా రాబోతోందన్న టాక్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాకు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహించనున్నట్లు సమాచారం. పూర్తి స్థాయి కామెడీతో పాటు భావోద్వేగాలకు చోటు ఉన్న కథతో ఈ చిత్రం తెరకెక్కనున్నట్లు ప్రచారం. ఇటీవలి కాలంలో సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న ఈ ఇద్దరు హీరోలకు, ఈ కాంబినేషన్ సినిమా కెరీర్‌లో కీలక మలుపుగా మారుతుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. టాలీవుడ్‌లో వైవిధ్యమైన పాత్రలు, భిన్నమైన కథలతో తమదైన గుర్తింపు సంపాదించుకున్నారు అల్లరి నరేష్ , నారా రోహిత్ . ఒకరు కామెడీ హీరోగా కెరీర్ ప్రారంభించి, తర్వాత సీరియస్–కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాల వైపు మళ్లితే మరోవైపు నారా రోహిత్ మొదటి నుంచే డిఫరెంట్ సబ్జెక్ట్స్, ఇంటెన్స్ పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వచ్చారు. ఇద్దరికీ నటులుగా మంచి పేరు ఉన్నప్పటికీ, ఇటీవలి కాలంలో ఆశించిన స్థాయిలో కమర్షియల్ హిట్స్ మాత్రం దక్కలేదు. ఈ నేపథ్యంలో ఇప్పుడు వీరిద్దరి కాంబినేషన్‌లో ఓ మల్టీస్టారర్ సినిమా రాబోతోందన్న వార్త ఇండస్ట్రీలో ఆసక్తికర చర్చకు దారితీసింది. అల్లరి నరేష్ ఉ నారా రోహిత్ కలిసి ఓ పూర్తి స్థాయి కామెడీ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌లో నటించనున్నట్లు టాలీవుడ్‌లో టాక్ బలంగా వినిపిస్తోంది. ఈ చిత్రానికి వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహించనున్నట్లు టాక్. ఇప్పటికే నారా రోహిత్‌తో 'సుందరకాండ' వంటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాన్ని తెరకెక్కించిన ఆయన, ఇప్పుడు అల్లరి నరేష్‌ను కూడా జతచేసి మల్టీస్టారర్‌కు సిద్ధమవుతున్నారట. ఈ చిత్రాన్ని హరీష్ పెద్ది నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకి సంబంధించి హీరోల మధ్య చర్చలు జరిగాయని, త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందని సినీ వర్గాలు చెబుతున్నాయి. కామెడీతో పాటు ఎమోషన్స్ బాగా దట్టించి అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించేలా వెంకటేష్ నిమ్మలపూడి కథని సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక అల్లరి నరేష్ కెరీర్‌ను పరిశీలిస్తే తొలి చిత్రం 'అల్లరి'తో ఆ సినిమా పేరును తన ఇంటి పేరుగా మార్చేసుకున్న ఆయన వరుసగా కామెడీ చిత్రాల్లో నటిస్తూ తనకంటూ సెపరేట్ ఇమేజ్ తెచ్చుకున్నారు. అయితే ఈ సినిమాలన్నీ రొటీన్ కథలుగా ఉండటంతో ప్రేక్షకులకి బోర్ కట్టేసింది. దీంతో చానాళ్లుగా ఆయనకు సరైన హిట్టు దక్కలేదు. దీంతో రూటు మార్చిన ఆయన నాంది, మారేడుమిల్లి ప్రజానీకం, ఉగ్రం, బచ్చలమల్లి వంటి విభిన్న చిత్రాలతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. అయితే ఇటీవల వరుసగా ప్రయోగాలు చేస్తున్నా ఆశించిన కమర్షియల్ సక్సెస్ మాత్రం దక్కడం లేదు. రీసెంట్‌గా వచ్చిన '12ఏ రైల్వే కాలనీ' కూడా ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఇక నారా రోహిత్ విషయానికి వస్తే కెరీర్ ప్రారంభం నుంచే వైవిధ్యమైన పాత్రలతో ప్రత్యేకమైన ఇమేజ్ తెచ్చుకున్నారు. మధ్యలో కొంత గ్యాప్ తీసుకున్న ఆయన, గతేడాది 'భైరవం', ఆ తర్వాత 'సుందరకాండ'తో తిరిగి ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ప్రస్తుతం వెంకటేష్–త్రివిక్రమ్ కాంబోలో తెరకెక్కుతోన్న 'ఆదర్శ కుటుంబం' సినిమాలో నెగెటివ్ షేడ్స్ ఉన్న పోలీస్ పాత్రకు ఓకే చెప్పారన్న టాక్ కూడా వినిపిస్తోంది. కెరీర్ పరంగా కాస్త ఒత్తిడిలో ఉన్న అల్లరి నరేష్ ఉ నారా రోహిత్ కాంబినేషన్‌లో సినిమా నిజమైతే, ఇద్దరి కెరీర్‌లకు ఇది కీలకమైన టర్నింగ్ పాయింట్ అవుతుందని ఇండస్ట్రీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com